క్లుప్తంగా

ముస్లింలతో అన్నా ఆత్మీయ సమావేశం రేపు

పొదిలి: పట్టణంలోని ముస్లింలతో మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్ బేగం తెలిపారు. రాత్రి 7 గంటలకు మంజునాథ కళ్యాణ మండపంలో సమావేశం జరుగుతుందని, అనంతరం విందు ఏర్పాటు చేశామని, ముస్లిలంతా హాజరు కావాలని నూర్జహాన్ కోరారు.

నేటి పాలిసెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



పాలిసెట్ పరీక్షపై సమీక్షిస్తున్న అధికారులు

మార్కాపురం: అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజినీరింగ్ మరియు నాన్-ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కో ఆర్డినేటర్ కె. చంద్రశేఖర్ తెలిపారు. పట్టణంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, సుమారు 1578 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. శామ్యూల్‌జార్జి ఇంజినీరింగ్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జెడ్పీ గరల్స్, సాధన కళాశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. హాల్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మార్కాపురం కేంద్ర కో ఆర్డినేటర్ డాక్టర్ రాజబాబు మాట్లాడుతూ ఉదయం 9.30 గంటల నుంచే విద్యార్థులను కేంద్రంలోకి అనుమతిస్తామని, 11 గంటల తర్వాత అనుమతించడం కుదరదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలను జిల్లా పరిశీలకులు జీవీఎస్ఎస్ మూర్తి పరిశీలించారు. వివరాలకు హెల్ప్‌లైన్ 95055 18286 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కారు బోల్తా

పొదిలి: మోటారు సైకిల్‌ను తప్పించబోయి కారు బోల్తా పడిన సంఘటన శుక్రవారం మార్కాపురం రోడ్డులోని సలకనూతల వద్ద జరిగింది. వివరాలు.. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుడిగా పనిచేస్తున్న సీతారామిరెడ్డి తన కారులో మార్కాపురం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో సలకనూతల సమీపంలో మోటారు సైకిల్‌ను తప్పించబోయి కారు రోడ్డు పక్కన ఉన్న పొలాల్లో బోల్తా పడింది. అదృష్టవశాత్తూ సీతారామిరెడ్డికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. కారు మాత్రం నుజ్జునుజ్జయింది.

మాజీ జెడ్పీటీసీ తండ్రి మృతి



జయమ్మను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేపీ సతీమణి కల్పనారెడ్డి

బేస్తవారిపేట: మండలంలోని పీవీ పురంలో రిటైర్డ్ కో ఆపరేటివ్ బ్యాంక్ సూపర్‌వైజర్, మాజీ జెడ్పీటీసీ చిలకల జయమ్మ తండ్రి ఇండేలా వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం మృతి చెందారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి వెంకటేశ్వరరెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం ఉదయం అత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎన్నికల పరిశీలకుల ఆకస్మిక తనిఖీ



ఎన్నికల పరిశీలకులతో మాట్లాడుతున్న ఆర్వో

గిద్దలూరు రూరల్: గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ఇద్దరు పరిశీలకులు రాహుల్ ఇండోర, మయూర్ కె.మెహతాలు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా సెయింట్ పాల్స్ స్కూల్ ఆవరణలోని స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. వారి వెంట రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిద్ధార్థ్, కమిషనర్ వి.శ్రీనివాసరావు ఉన్నారు.

సైలెన్సర్లు మార్చిన బుల్లెట్ వాహనాలు సీజ్

మార్కాపురం టౌన్: పట్టణంలో కొంతమంది యువకులు బుల్లెట్ వాహనాలకు అధిక శబ్దం వచ్చేలా సైలెన్సర్లు ఏర్పాటు చేసుకుని శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నారని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ, రూరల్ ఎస్సైలు అబ్దుల్ రెహమాన్, వెంకటేశ్వరనాయక్‌తో కలిసి శుక్రవారం వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అధిక శబ్దంతో పట్టణంలో తిరుగుతున్న బుల్లెట్ వాహనాలను గుర్తించి ఫైన్ వేసి సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రజారంజక పాలన జగనన్నకే సాధ్యం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: అంతా మెచ్చే ప్రజారంజక పాలన జగనన్నకే సాధ్యమని గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని యాదవ బజారు, రాచర్ల రోడ్డు, గీతాంజలీ స్కూల్ వీధి, మసీదు వీధి, రొట్టెల వెంకటరెడ్డి బజారు, ఎస్టీ కాలనీ వంటి ప్రధాన వీధుల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై మీ ఓటు వేయాలన్నారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ఒక్కసారి ఆలోచన చేసి బాధ్యతగా ఓటు వేయాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, వైఎస్సార్ సీపీ యువజన నాయకులు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు గోన రంజిత్‌కుమార్, కౌన్సిలర్లు, రిబ్కా, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, పెద్దవలి, వైఎస్సార్ సీపీ నాయకులు, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గుళ్లా రామకృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు గర్రె చిరంజీవి, బాదం గోపాల్, పర్చూరి నాగేశ్వరరావు, కోటా సత్యనారాయణ, పోలేపల్లె శివ, కాపు సంఘ నాయకులు కావేటి ఈశ్వర్ నాయుడు, ముద్దర్ల శ్రీను, జానకి రంగనాయకులు, ఓబులరావు యాదవ్, దేమా శ్రీరాములు యాదవ్, గురుప్రసాద్ యాదవ్, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సునీల్‌రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, బాలచెన్నయ్య, దుగ్గా రామ్మోహన్‌రెడ్డి, రమణస్వామి, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, మైనార్టీ నాయకులు గఫూర్, లథీఫ్‌ఖాన్, టైలర్‌బాషా, దళిత సంఘ నాయకుడు మత్తయ్య, పందీటి విక్టర్ పాల్, జయరావు, సూరేపల్లె రామకృష్ణ, నూర్‌బాషా సంఘ నాయకులు పీరయ్య, బాషా, హుస్సేన్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతల్లో జోష్ పెంచుతున్న చేరికలు



కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరిన దేవనగరం వాసులు



ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరిన ఎస్టీలు

అర్ధవీడు (బేస్తవారిపేట): అర్ధవీడులోని 25 టీడీపీకి చెందిన బీసీ కుటుంబాలు మాజీ ఎంపీపీ రవి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం అహర్నిశలూ కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ కేపీ కుటుంబం అండగా ఉంటుందన్నారు.

కంభం: మండలంలోని చిన్నకంభం పంచాయతీ పరిధి దేవనగరంలో టీడీపీకి షాక్ తగిలింది. చిన్న కంభం సర్పంచ్ సోదరుడు డాక్టర్ రసూల్, మాజీ ఎంపీటీసీ భర్త గజ్జల ఓంకార్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు శుక్రవారం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: మండలంలోని కొంగలవీడులో 50 కుటుంబాల ఎస్టీలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో శుక్రవారం చేరారు. పట్టణంలోని రాచర్ల రోడ్డులో ఎన్నికల ప్రచారంలో ఉన్న నాగార్జునరెడ్డి సమక్షంలో కొంగలవీడు గ్రామ సర్పంచి లక్ష్మి భర్త భూపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్టీలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కేపీ పార్టీ కండువాలు కప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు మానం రమణారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి, నాసరి శ్రీను, గుళ్లా రామకృష్ణారెడ్డి, సూరా చిన్నపాండురెడ్డి, మత్తయ్య పాల్గొన్నారు.



కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న బీసీ కుటుంబాలు

23 మంది వలంటీర్ల రాజీనామా



బేస్తవారిపేటలో రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేస్తున్న వలంటీర్లు



కొమరోలు: ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

బేస్తవారిపేట: మండలంలోని పీవీ పురం, బేస్తవారిపేట, పూసలపాడుకు చెందిన 23 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. బేస్తవారిపేట సచివాలయం1, 2 పరిధిలో 10 మంది, పూసలపాడు సచివాలయం పరిధిలో 7 మంది, పీవీ పురం పంచాయతీ పరిధిలో ఆరుగురు వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ పార్వతికి అందచేశారు. ప్రతిపక్ష పార్టీలు తమ పట్ల అనుచితంగా వ్యవహరించడం వల్లే మనస్తాపం చెంది, వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు కొందరు వలంటీర్లు తెలిపారు.

దొనకొండ: మండలంలోని ఆరవల్లిపాడు గ్రామ సచివాలయం తెల్లబాడు గ్రామ వలంటీర్లు రేపూడి చంద్రశేఖర్, ఆలా గోపి వలంటీర్ పదవికి రాజీనామా చేశారు. ఆ లేఖలను ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. జగనన్నకు తోడుగా మేము సిద్ధమంటూ బూచేపల్లి శివప్రసాదరెడ్డికి, చెవిరెడ్డి భాస్కరరెడ్డికి మద్దతుగా రాజీనామా చేసినట్లు వారు పేర్కొన్నారు.

కొనకనమిట్ల: వైఎస్సార్ సీపీ విజయం కోసం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని గరిమినపెంట సచివాలయ పరిధిలో 12 మంది గ్రామ వలంటీర్లు రాజీనామాలు చేసి ఎంపీడీఓ సుగుణమ్మకు ఆ లేఖలు అందజేశారు. ఇప్పటి వరకు 95 మంది వలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. మార్కాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయం కోసం జగనన్న సైనికుల్లా తాము పనిచేస్తామని రాజీనామాలు చేసిన వలంటీర్లు వెల్లడించారు.

కొమరోలు: మండలంలో 22 మంది గ్రామ వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహారావుకు రాజీనామా పత్రాలు అందజేశారు. మండలంలోని చింతలపల్లె గ్రామ సచివాలయం పరిధిలో 12 మంది, అల్లినగరం గ్రామ సచివాలయం పరిధిలో 7 మంది, సూరవారిపల్లె గ్రామ సచివాలయం పరిధిలో ముగ్గురు వలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఎంపీడీఓ నరసింహారావు తెలిపారు.

మూడు నామినేషన్ల తిరస్కరణ



స్క్రూటినీకి హాజరైన వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం అసెంబ్లీ స్థానానికి వేసిన అభ్యర్థుల నామినేషన్‌ల స్క్రూటినీ శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్ఓ రాహుల్ మీనా అధ్యక్షతన జరిగింది. డబుల్ నామినేషన్‌లు వేసిన ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను స్క్రూటినీలో తిరస్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఓ రాహుల్ మీనా స్క్రూటినీకి సంబంధించిన వివరాలు, ఎన్నికల కమిషన్ నిబంధనలు వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డితో పాటు ఆయా పార్టీల నుంచి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

6 నామినేషన్ల తిరస్కరణ

గిద్దలూరు రూరల్: గిద్దలూరు అసెంబ్లీకి మొత్తం 42 నామినేషన్లురాగా అందులో 6 నామినేషన్లు తిరస్కరించినట్లు ఆర్వో డి.నాగజ్యోతి తెలిపారు. మొత్తం 28 మంది అభ్యర్థులు 42 నామినేషన్లు వేయగా నలుగురి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యారు. అందులో కుందురు కల్పన, ముత్తుముల పుష్పలీలకు పార్టీలు బీ ఫామ్ ఇవ్వని కారణంగా తిరస్కరించారు. స్వతంత్ర అభ్యర్థి ఉమామహేశ్వరరావు అఫిడవిడ్ తప్పుగా నమోదు చేసిన కారణంగా, శింగారి సత్యనారాయణ ఓటరు కార్డు దాఖలు చేయని కారణంగా వారి నామినేషన్లు తిరస్కరించినట్లు ఆర్వో తెలిపారు.

వేసవిలో నీటి ఎద్దడికి చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మీదేవి

మార్కాపురం రూరల్: స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ బండి లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది. మండలంలోని గ్రామాల్లో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరగా తాగునీటికి సమస్య లేకుండా చూస్తామని ఎంపీడీఓ తోట చందన తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి చర్చలు, అజెండాలు లేకుండా సమావేశాన్ని ముగించారు. పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

బేస్తవారిపేట: పట్టణ శివారు కొండ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై నరసింహారావు తెలిపారు. ఏడుగురు పేకాట ఆడుతుండటంతో పట్టుకున్నామని, పేకాటరాయుళ్ల నుంచి రూ.18,510 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ సిస్టర్స్

అర్ధవీడు (బేస్తవారిపేట): మండలంలోని అర్ధవీడులో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సిస్టర్స్ పద్మారెడ్డి, అరుణారెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని అహమ్మద్ నగర్, పోస్టాఫీసు బజార్, పీర్లచావిడి వీధి, దర్గా వీధుల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, మండల కన్వీనర్ చేగిరెడ్డి పోతిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఏరువ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బారెడ్డి, సర్పంచ్ రమేష్, నాయకులు పుల్లారెడ్డి, పి.కిరణ్‌కుమార్‌రెడ్డి, మౌలాలీ, చిన్న వెంకటయ్య, ఎం.మజీద్, నందిరెడ్డి, చిన్న సుబ్బారెడ్డి, రామలింగేశ్వరరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

108లో పండంటి ఆడబిడ్డ జననం

పొదిలి: వైఎస్సార్ మానసపుత్రిక..పేదల పెన్నిధి.. 108 పండంటి ఆడబిడ్డకు జన్మస్థలమైంది. వివరాలు.. మండలంలోని కంభాలపాడు గ్రామానికి చెందిన మొలకల ఆదినారాయణ భార్య రమాదేవి నిండు గర్భిణి. ప్రసవం కోసం స్థానిక వైద్యశాలలో చేరింది. నొప్పులు ఎక్కువ అవుతున్న సమయంలో ఉమ్మనీరు పోయిందని, కాన్పు కష్టం అవుతుందని భావించిన వైద్యులు ఒంగోలు సిఫారస్ చేసి 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఒంగోలు తరలించే సమయంలో మార్గంమధ్యలో చీమకుర్తి సమీపంలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ,బిడ్డ క్షేమంగా ఉన్నారని, చీమకుర్తి సీహెచ్‌సీలో చేర్పించామని ఈఎంటీ కె.ఆదాం, పైలట్ ఖాజా మస్తాన్ తెలిపారు.

రాజుపాలెంలో అనూష ఇంటింటా ప్రచారం



ఓట్లు అభ్యర్థిస్తున్న అనూష, వరలక్ష్మమ్మ

పొదిలి: నగర పంచాయతీ పరిధి రాజుపాలెంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష శుక్రవారం రాత్రి ఇంటింటా ప్రచారం చేశారు. మహిళల పక్షపాతిగా పాలన సాగిస్తున్న జగన్‌మోహనరెడ్డిని తిరిగి సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు పూర్తిగా మద్దతు ఇవ్వాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్ బేగం, పార్టీ మహిళా నాయకురాలు దోర్నాల వరలక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ జూపల్లి ఏడుకొండలు, మాజీ వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, డేగా వెంకటేశ్వరరావు, గజ్జా శ్రీనివాసులు, వెంకట కాశీరావు, మాజీ జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు పాల్గొన్నారు.

మైనార్టీ ఓటర్లందరూ వైఎస్సార్ సీపీ వైపే



ఎన్నికల ప్రచారంలో షంషేర్ ఆలీబేగ్, ముస్లిం నాయకులు

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గంలో మైనార్టీ ఓటర్లందరూ వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, మాజీ వైస్ చైర్మన్ షేక్ షెక్షావలి, మైనార్టీ నాయకులు కరీంబాషా, ఉస్మాన్, కౌన్సిలర్లు షెక్షావలి, చిన్న షెక్షా తదితరులతో కలిసి పట్టణంలోని మైనార్టీలు ఎక్కువగా నివశించే పూలసుబ్బయ్య కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, ఎస్‌సీ బీసీ కాలనీ, మీనామసీద్, మక్కా మసీద్ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లుగా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రవేశ పెట్టిన ముస్లిం రిజర్వేషన్లతో రాష్ట్రంలో ముస్లింలు ఉన్నత విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు పొంది రాణిస్తున్నారన్నారు. తండ్రి బాటలోనే ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా ముస్లింల సంక్షేమానికి కృషి చేశాడన్నారు. వివిధ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ముస్లింలకు ఉన్నత స్థాయి పదవులు ఇచ్చి గౌరవం పెంచి సమాజంలో ముస్లింలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. వచ్చే నెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్ బాషా, ప్రముఖ ముస్లిం మైనార్టీ నేత ఎస్‌కే నజీర్ అహ్మద్, చాంద్‌బాషా, ఉస్మాన్, కరీంబాషా పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషిచేస్తా

- ఆ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గౌస్ మొహిద్దీన్



మాట్లాడుతున్న గౌస్ మొహిద్దీన్

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తానని ఆ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌డీ గౌస్ మొహిద్దీన్ చెప్పారు. ఇటీవల తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, ఒంగోలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డికి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తాను నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి అన్నా రాంబాబుతో పాటు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తానని చెప్పారు.

ఎమ్మెల్యే కేపీ కుటుంబ సభ్యుల విస్తృత ప్రచారం



కంభంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి కల్పనారెడ్డి

కంభం: కంభం పంచాయతీ పరిధిలోని అంకాళమ్మ తిప్ప, గచ్చుకాలువ వీధి, కోనేటి వీధి, పార్కువీధి, రామాలయం బజారు, కాపవీధి, సాయంత్రం హజరత్ గూడెం గ్రామంలో నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి, మరదలు శ్రీలత, సోదరిలు పద్మ, అరుణలు విస్తృతంగా ప్రచారం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. కందులాపురం పంచాయతీ పరిధిలోని ఎల్‌బీఎస్ నగర్, గాంధీ బజారు, ఇస్లాం పేట, మెయిన్ రోడ్డు, ఆర్‌సీఎం కాంపౌండ్ స్థానిక నాయకులు ప్రచారం చేశారు. రెండు చోట్ల జరిగిన ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని), చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, కో ఆప్షన్ సభ్యుడు సలీం, వైస్ ఎంపీపీ రామ్మూర్తి, ఎంపీటీసీ రఫీ, క్రిష్ణ, హుస్సేన్ బాషా, జొన్నకూటి రామిరెడ్డి, కొణతం సుబ్బారెడ్డి, ఆరీఫ్, శివారెడ్డి, నేరెళ్ల శ్రీను, సబ్బసాని సాంబశివారెడ్డి, తలపాటి అంకయ్య, గురవయ్య, ఖాసిం, అఫ్రోజ్, ప్రభాకర్, రసూల్, జేమ్స్, శ్రీనివాసాచారి, సుందరరావు, కొత్తూరు, జాన్ సైమన్, హజరత్ గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా, జిన్నా, మురళి, వెంకటరామిరెడ్డి, సత్తార్, వైస్ ఎంపీపీ ఆసియా, వెంకటలక్ష్మి, కుమారి పాల్గొన్నారు.